సౌభాగ్య









# బహుత్‌ఖూబ్ యాకూబ్

**సౌభాగ్య:** 1954 నవంబర్ 25న చిత్తూరు జిల్లా రొంపిచర్లలో పుట్టిన సౌభాగ్య అసలు పేరు పి. విజయ్‌కుమార్. రొంపిచర్ల, తిరుపతిలలో హైస్కూలు విద్య, విద్వాన్, తెలుగు ఎం.ఎ. చదివారు. హైదరాబాద్ గ్రామర్ స్కూల్లో తెలుగు అధ్యాపకులుగా 28 ఏళ్లు పనిచేసి పదవీ విరమణ చేశారు. 1984లో వెలువరించిన తొలి వచన కవితా సంపుటి 'సంధ్యా బీభత్సం' ప్రతిష్ఠాత్మక ఫ్రీవర్స్‌ఫ్రంట్ అవార్డుతోపాటు అనేక పురస్కారాలను అందుకుంది. కృత్యాద్యవస్థ, సింహావలోకనం, పునరుత్థానం, ప్రేమకవితలు, రెండు దశాబ్దాలు (ఎంపిక చేసిన కవితలు) సౌభాగ్య కవిత – వీరి కవితా సంపుటాలు. ఈ కాలం కవులు, సాహిత్య వ్యాసాలు – సమీక్షలు, వ్యాసాలు–ద్వేషాలు, శిఖామణి కవిత్వం–తాత్విక సౌందర్యం – వీరి విమర్శ గ్రంథాలు. వజ్ర శకలాలు, జాన్ కీట్స్ వంటి జీవితచరిత్రలు, ప్రాపర్టియస్ కవిత, ఆస్కార్ వైల్డ్ ఆలోచనలు, జెన్ కథలు, తావో తరంగాలు మొదలైన అనువాద గ్రంథాలు వెలువరించారు. ప్రస్తుతం ఓషో సముద్రంలో ఓషో ప్రవచనాలను అనుసృజన చేసే పనిలో వున్నారు.

**యాకూబ్:** జీవితంలో ఏదీ సులువుగా లభించదు, శోధించి సాధించాలి. అందు కోసం ఎంతయినా చెమటోడ్చాలన్న తత్వంగల మనిషి. వృత్తిరీత్యా అధ్యాపకుడు, ప్రవృత్తిరీత్యా కవి, రచయిత, పరిశోధకుడు, పాటగాడు. ఈ పాటగాణ్ణి, కవిని కన్న తల్లి షేక్ హూరాన్ బీ, తండ్రి షేక్ మహమ్మద్. జన్మించి నడయాడిన నేల ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలోని రొట్టమాకు రేవు గ్రామం.

కనాకష్టాల మధ్య సాగిన చదువు. ఖమ్మం ఎస్.ఎస్.ఆర్.జె. కాలేజీలో 1985లో బి.కాం. డిగ్రీ పూర్తి చేశాక హైదరాబాద్ పయనం. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీలో ఎం.ఏ. తెలుగు పూర్తి చేశారు. విద్యార్థి ఉద్యమ నాయకుడిగా తలమునకలుగా వున్నా అక్కడే కవిత్వరచనకి కూడా పునాది పడింది. 1990లో తెలుగు విశ్వవిద్యాలయం రాజమండ్రి సాహిత్యపీఠంలో 'తెలుగు సాహిత్యవిమర్శ – రా.రా. మార్గం' అనే అంశం మీద ఎం.ఫిల్ చేసి స్వర్ణపతకం అందుకున్నారు. అప్పటికే సాహిత్యవ్యాసంగం మధ్య సాహిత్యాన్ని ఉద్యమంగా జనంలోకి తీసుకెళ్ళే పనిలో నిమగ్నమయ్యారు.

యాకూబ్ తొలి కవితా సంపుటి 'ప్రవహించే జ్ఞాపకం' 1992లో వెలువడింది. 1997లో పునర్ముద్రణ పొందింది. 2002లో 'సరిహద్దురేఖ' కవితాసంపుటి యాకూబ్ ప్రత్యేకతని తెలియపరిచింది. ప్రతిష్ఠాత్మకమైన పురస్కారాలు ఎన్నో అందుకున్నారు. 2010లో అచ్చైన 'ఎడతెగని ప్రయాణం' మూడవ కవితా సంపుటికి ఫ్రీవర్స్ ఫ్రంట్ పురస్కారం అందుకున్నారు. మరోవైపున వివిధ భాషల్లోంచి కవిత్వాన్ని, వచనరచనల్ని అనువాదం చేశారు. 'గుజరాత్ గాయం','మన చేరా', 'ఖమ్మం గుమ్మం', 'దేవి30' లాంటి పన్నెండు పుస్తకాలకి సంపాదకత్వం వహించారు. 'అజంతా అభినందన', 'ఇస్మాయిల్ అభినందన' సభలను ఇష్టంగా భుజాన వేసుకున్నారు. స్వయంగా మూడు విమర్శ పరిశోధన గ్రంథాలు వెలువరించారు. 'తెలుగు సాహిత్యవిమర్శ–ఆధునిక ధోరణులు' అంశం మీద పరిశోధన చేసి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందారు.

యాకూబ్ కవిత్వం ఇంగ్లీషు, హిందీ, మళయాళం, తమిళం, కన్నడం భాషల్లోకి అనువాదమైంది. భిన్న అస్తిత్వాలు, వాదాలు కొనసాగుతున్న తెలుగు సాహిత్య ప్రపంచంలో సాహిత్యకారునిగా, కార్యకర్తగా, ఉద్యమకారునిగా తనదైన ముద్రని కనబరిచారు. ఒకే ఒక్కమాటలో చెప్పాలంటే అనేకానేక ఒడిదుడుకుల నడుమ, జీవితపు ఒత్తిళ్ళ నడుమ కవిగా తనను తాను బతికించుకోవడం యాకూబ్ సాధించిన సాఫల్యం. ఆ సాఫల్యపు ఆనవాళ్ళు ఈ సంపుటిలో మరింత పారదర్శకంగా, ఆర్ద్రంగా కనిపిస్తాయి. 2008లో ఒక సం॥ పాటు డిప్యుటేషన్‌పై ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్‌గా విధులు నిర్వహించిన యాకూబ్ ప్రస్తుతం అన్వర్ ఉల్ ఉలూమ్ కాలేజీలో తెలుగుశాఖ రీడర్‌గా పనిచేస్తున్నారు.

– గుడిపాటి

# బహుత్‌ఖూబ్
# యాకూబ్


సౌభాగ్య



పాలపిట్ట-బుక్స్
హైదరాబాద్

**BAHUTHKHOOB YAKOOB**
Reader response articles by
**sowbhagya**
9848157909

© Yakoob
9849156588

First Edition :
September 2011

For Copies :
Palapitta Books
# 16-11-20/6/1/1, 403, Vijayasai Residency
Saleem Nagar, Malakpet, Hyderabad - 500 036
Ph.040-27678430, Cell: 9848787284
palapittabooks@gmail.com

Printed at :
Vipla Computer Services
(Designers & Multicolour Offset Printers)
Nallakunta, Hyderabad - 500 044
Ph: 040 - 27676910, 27677078
viplavision@gmail.com

**Rs. 60/-**

---

Back Cover Sowbhagya photograph at Paris Lovre Museum



## అంకితం

మనసయినవాడు
మహా చురుకయినవాడు
హృదయం మేధస్సు సంగమించే
స్థలంలో
మెరుపులు మెరిపించేవాడు ఐన
జనార్దన మహర్షికి

## ప్రేమతో

# యాకూబ్ పుస్తకాలు



ప్రవహించే జ్ఞాపకం
(1992)




Arc of Unrest
(2000)




సరిహద్దురేఖ
(2002)




ఎడతెగని ప్రయాణం
(2010)

# నా మాట

ఈ కాలం కవుల గురించి ఈతరం పాఠకులకు తెలియజేయాలనే ఆలోచన వొక అంకురంగా ప్రారంభమయ్యిందెప్పుడో చెప్పలేను కానీ సమకాలీన కవుల్ని గురించి వొక పుస్తకం తర్వాత మరొక పుస్తకం వెలువరిస్తూ వస్తున్న క్రమంలో నాలో ఉత్సాహం, ఆసక్తి, సృజనాభిలాష పెరుగుతూనే వుంది కానీ తరగటం లేదు. ఇంకా కొందరు కవులు మిగిలిపోయారు. ఇంకా నేను చెప్పాల్సింది మిగిలే వుంది అన్న అసంతృప్తి మాత్రం వెన్నాడుతూనే వుంది.

చలం అన్నట్టు కవిత్వాన్ని తూచేరాళ్ళు నా దగ్గరా లేవు. అనుభవించి పలవరించి కలవరించే స్వభావం వుంది. అయితే ప్రపంచ ప్రసిద్ధి పొందిన గోథే లాంటి మహాకవుల్ని పుస్తకరూపంలో పరిచయం చేస్తున్నప్పుడు, ప్రపంచ కవుల గురించి, వారి జీవితాల గురించి పరిశీలనగా చదివి తెలుగు వారికి పరిచయం చేస్తున్నప్పుడు ఈనాటి కవులనూ అలాగే పరిచయం చేయాలనీ నాకు బలంగా అనిపించింది. విస్తృతంగా కవిత్వాన్ని అధ్యయనం చేయడం వల్ల కవిత్వ రూపం, సారం గ్రహించే తత్వం, కవి అందజేయాలనుకున్న భావాన్ని జాగ్రత్తగా గుర్తించగలిగిన చూపు కొంత అలవడింది. కవిని పాఠకుణ్ణి మరింత చేరువ చేసేందుకు ఒక వాతావరణం అవసరం. నా సాహితీ పరిశీలన ద్వారా అలాంటి వాతావరణాన్ని సృష్టించటానికి నేను ప్రయత్నిస్తూ వున్నాను.

ప్రతి కవిలోనూ అనేక పార్శ్వాలుంటాయి. అతని దర్శనంలో అనేక కోణాలుంటాయి. అయితే ఒకో కవిలోనూ ఒక పార్శ్వం బలీయంగా, ప్రత్యేకంగా, విశిష్టంగా వుండి తీరుతుంది. ఆ కోణంలో ఆ కవిని పరిశీలించడం వల్ల, మిగిలిన జాతీయ అంతర్జాతీయ కవులతో ఆ విషయంలో సామ్యాల్ని గుర్తించడం వల్ల, కవి సృజనశక్తి, తీక్షణత మనకర్థమవుతుంది.

యాకూబ్ హృదయవాది. మనుషుల పట్ల అనురాగాన్ని ప్రదర్శించే వాడు. కుటుంబం, స్నేహితులు, బాల్యం వీటిల్లో జీవన మాధుర్యాన్ని దర్శించే కవి అతని తన్మయ కవిత్వాన్ని తనివితీరా చదివి నా అనుభూతిని ఈ గ్రంథంగా రాశాను. అతని కవిత్వ మాధుర్యాన్ని గ్రహించడానికి ఇది కవిత్వ ప్రేమికులకు ఉపకరిస్తుందని నమ్ముతున్నాను.

– సౌభాగ్య

వంశీకృష్ణ

ముందుమాట

# యాకూబ్ కవిత్వం కూర్చి,గురించి...!

"బహుత్ ఖూబ్ యాకూబ్" పేరుతో యాకూబ్ కవిత్వం పైన సౌభాగ్య విశ్లేషణలు, వివేచనలు, ప్రశంసలు, అక్కడక్కడా విమర్శలతో కూడిన వ్యాససంకలనానికి ముందు నాలుగు మాటలు రాయమని నన్ను అడిగి రెండు నెలలపైనే అయింది. ఈ పాటికే పుస్తకం మార్కెట్‌లోకి వచ్చి వుండవలసింది. ఇది క్షమించరాని ఆలస్యమే! క్షమించమని అడగక తప్పని స్థితి నాది.

యాకూబ్ యిప్పటికే మూడు దశాబ్దాల తన కవితా వ్యాసంగంలో మూడు సంపుటాల కవిత్వం వెలువరించి వున్నాడు. అతడి కవిత్వాన్ని యింతకుముందే చదివి వున్నప్పటికీ ఈ ఎస్సైన్‌మెంట్ కోసం మొత్తం కవిత్వాన్ని మళ్లీ తరచి, తరచి చదువుకోవడం ఒక మంచి అరుదైన అనుభవం.

షాజహానా పేరు చెప్పగానే ముస్లిం స్త్రీవాదమూ, కొండేపూడి నిర్మల పేరు చెప్పగానే స్త్రీవాదమూ, శిఖామణి, సుధాకర్‌ల పేర్లు

చెప్పగానే దళితవాదమూ, గుర్తుకొచ్చినట్టుగా యాకూబ్ పేరు చెప్పగానే ఏ సిద్ధాంతమూ గుర్తుకురాదు. ఇలా గుర్తుకు రాకపోవ డమే యాకూబ్‌ని తన సమకాలీన కవులకంటే భిన్నంగా కవిత్వావర ణంలో నిలుపుతున్నది.

ఏ సిద్ధాంత చట్రములో ఒదగకపోవడమూ, ఏ తాత్త్విక భూమికకూ కట్టుబడి వుండకపోవడమూ, అతడి కవిత్వ తాత్త్వికత అనుకోవచ్చేమో! "నేను గురువును కాదు, కాదు" అంటూనే తాత్త్విక రంగంలో జిడ్డు కృష్ణమూర్తి 'జగద్గురువు'గా ఎదిగినట్లుగానూ... యాకూబ్ కూడా కవిత్వ రంగంలో తనదైన ముద్రను వేశాడు.

***

కమ్యూనిస్టు ఉద్యమాల ఖిల్లా, ఖమ్మం జిల్లా మారుమూల గిరిజన ప్రాంతమయిన "రొట్టమాకు రేవు" నుండి అంతర్జాతీయ నగరం 'హైదరాబాద్' చేరుకునే వరకు యాకూబ్ జీవితం ఎన్ని మలుపులు తిరిగిందో, అతడి కవిత్వమూ అన్ని మలుపులు తిరిగింది. ప్రతి మలుపులోనూ యాకూబ్ తనను తాను పోగొట్టు కున్నాడు. తిరిగి తనను తాను కనుగొన్నాడు. ఇలా "Lost and RE-DISCOVER" అనే ప్రక్రియలో జీవితం రాటుదేలినట్లు గానే, అతడి కవిత్వం కూడా రాటుదేలింది. పరిణితి సాధించింది. నిజానికి అచ్చమయిన కవి రోజుకు మూడుసార్లు మరణించి రెండుసార్లు జన్మించాలి. ఈ జనన మరణ క్రియలో మృత్యు రహస్యం అవగతమయినట్లుగానే... కవిత్వం ఆల్కెమీ కూడా యాకూబ్‌కి పట్టుపడింది. ఈ ఆల్కెమీ యాకూబ్ కవిత్వంలో ఎలా వుంది...?

1. *A poem is a momentary stay against confusion''*

   ***- ROBERT FROST***

2. *''POETRY'' is nothing but it is the spontaneous over flow of human emotions that Re-collected in tranquility''*

   ***- OSCAR WILD***



పై రెండు ఆంగ్ల ఉటంకింపులూ మనకు రెండు విషయాలు విశదీకరిస్తాయి. అకస్మాత్తుగానూ, అసంకల్పింతంగానూ హృద యంలో ఉప్పొంగిన భావావేశానికి ప్రశాంత చిత్తంతో అక్షర రూపం యిస్తే అదే 'కవిత్వం' అని ఆస్కార్ వైల్డ్ అన్నట్లుగానే యాకూబ్ కవిత్వం మొత్తం ప్రశాంత చిత్తంతో ప్రతి అక్షరమూ, ప్రతి పదబంధమూ దిద్దితీర్చినట్లుగా వుంటుంది.

నిమిషానికి నలభైనాలుగు దేశ, విదేశ, అంతర్జాతీయ టి.వి. ఛానళ్లు... అంతకంటే ఎక్కువ ప్రచురణ మాధ్యమాలు మన ముందు కుప్పపోస్తున్న సమాచార సమగ్ర విప్లవ సుడిగుండంలో మనిషి పడి కొట్టుకుపోతున్నప్పుడు... వస్తు సంస్కృతి, ఆర్థిక భావజాల ఉన్నతి మనిషిని క్షణం కూడా ప్రశాంతంగా వుండ నివ్వని నేటి వ్యవస్థలో ప్రతి అక్షరాన్ని, ప్రతి పదబంధాన్ని ప్రశాంత చిత్తంతో దిద్ది తీర్చగల శక్తి యాకూబ్‌కి ఎక్కడ నుండి వచ్చింది?

ప్రతి కవి తనను తాను ఒక 'సఫొకేషన్' నుండి విముక్తం చేసుకోవడానికే కవిత్వం రాస్తాడు. యాకూబ్ యిందుకు మినహాయింపేమీ కాదు. 'సఫొకేషన్' నుండి విముక్తం కావడమూ, ప్రశాంత చిత్తంతో యోచించడమూ, రెండు ఏక కాలంలో చేయడంలో యాకూబ్ కవిత్వ విజయం దాగివుంది.

నలువైపుల నుండి వస్తున్న రకరకాల సంఘటనలు, విరుద్ధ అంశాలు, ప్రాధాన్యం కోల్పోతున్న మానవీయ విలువలు, సున్నితత్వాన్ని కోల్పోయి మొరటుగా తయారవుతున్న రాతి ముఖాలు, యివన్నీ అస్పష్టంగానూ, అదృశ్యంగానూ యాకూబ్‌లో ఒక "Confusion", లేదూ ఒక గందరగోళ స్థితిని కలిగిస్తే... వాటికి కవిత్వ రూపం యివ్వడం ద్వారా పరిష్కరించుకునే ప్రయత్నం యాకూబ్ చేశాడు.

యాకూబ్ కవిత్వం 'ఒక నిరసన వాక్యం' అనుకుంటే అది యిలా వుంటుంది.

***"మనసు బాగోలేదు–***<br>
***బాగోలేదని, ఉండదని ఖచ్చితంగా తెలుసు***<br>
***ఇది యిలా ఈ జీవన యుగమంతా బాగా ఉండకుండా***<br>
***ఉండటంలోనే***<br>
***నా విజయమంతా వుంది"***

జీవితం యిలా బాగా వుండకుండా వుండటంలోనే నా

విజయమంతా వుంది అనుకునే కవి తాత్త్వికత ఏమిటి? అది అశాంతి. అశాంతి అతనికి ఎలా ఆభరణమయింది...?

**"అశాంతి నా తొలి పుట్టు కేకలోంచి పుట్టిన సహజాత"**

అశాంతి అతడికి పుట్టినప్పటి నుండి వచ్చిన సహజాతమట. కర్ణుడు కవచకుండలాలతో పుట్టినట్లుగా ఇతడు అశాంతితో పుట్టినాడట.

'కృష్ణాజీ' ఎప్పుడూ ఒక మాట చెప్తాడు. "నిన్ను నువ్వు విముక్తం చేసుకో" అన్నదే ఆ మాట.

యాకూబ్ కూడా తనను తాను విముక్తం చేసుకోవడానికి కవిత్వం రాస్తున్నాడు.

**"ఇక యిక్కడ నుండి ఒక నమ్మకంతో**
**ప్రయాణం మొదలుపెడతాను.**
**ఒక విశ్వాసాన్ని కవచ వస్త్రంగా ధరించి**
**అన్ని కాలాల వెతల ఒడిదుడుకుల్నుంచి**
**రక్షించుకుంటాను"**

అంటూ ప్రయాణం మొదలుపెట్టిన యితనికి ఒక సందేహం నిరంతరం వెంటాడుతూ వస్తుంది.

**'చీకటి గుండా వెళ్తున్నపుడు**
**కాంతి గమ్యంగా వుంటుంది.**
**మరి కాంతి గుండా వెళ్తున్నపుడో....'**

గమ్యం ఏది... జీవితానికయినా- కవిత్వానికి అయినా గమ్యం ఏది...?

**'ఈ అన్వేషణలోనే ఎవరైనా-**
**ప్రయాణిస్తూ వుంటే...**
**ఇంకా ఈ బాధ స్పష్టంగా తెలుస్తుంది.**
**ఆ స్పష్టత ఎప్పటికయినా అందరికీ అవసరమే'**

నిజం. యాకూబ్‌కి రహస్యం తెలిసిపోయింది. జీవితమయినా, కవిత్వమయినా ప్రయాణమే. జీవితమయితే జననం నుండి మరణానికి. కవిత్వమయితే కవిత్వం నుండి కవిత్వానికి.

'గమ్యా'లకి ప్రాధాన్యత లేదు. కేవలం ప్రయాణానికే ప్రాధాన్యత. గమ్యం తెలిసినప్పుడు ప్రయాణం స్పష్టంగా వుంటుంది. గమ్యం తెలియనప్పుడు ప్రయాణం అస్పష్టంగా వుంటుంది.



ఒక గమ్యం అనుకుని ప్రయాణం మొదలుపెడతాం. అది సరిఅయిన గమ్యమేనా? విశ్వమానవాళి చేరవలసిన గమ్య మేనా? అక్కడికి చేరుకున్నాక ఏం జరుగుతుంది. ఒక్కొక్క పొరా విప్పుకుంటూ వెళితే కేవలం శూన్యం మిగిలినట్లుగానే... ప్రయాణమూ, అన్వేషణా శూన్యంలోనే ముగుస్తాయి.

మనిషి ఆడుతున్నది ఒక శూన్య క్రీడ.

యాకూబ్ కవిత్వం ఈ శూన్య క్రీడను బలంగా పట్టుకుంది.

## II

'కవి గానాన్ని' యాకూబ్ ముందుండి వినిపించాడు. "గుజరాత్ గాయం" కవిత్వ సంపుటికి సంపాదకత్వ బాధ్యతలు వహించాడు. కవి సమ్మేళనాలు నిర్వహించాడు. ఎంతోమంది సాహిత్యకారుల సభల్ని భుజాన వేసుకుని చేశాడు. ఇన్ని నాయకత్వ లక్షణాలు వున్న యాకూబ్ ఏ కవిత్వ ఉద్యమాన్ని ముందుండి నడిపించలేదు. ఎందుకని...?

అలా ముందుండి నడిపించకపోవడమే మూడు దశాబ్దాల తర్వాత కూడా యాకూబ్ సీరియస్ కవిత్వ పాఠకులను అలరించ డానికి ముఖ్య కారణమేమో...! ఏ ఉద్యమమయినా ఉధృతంగా వున్నప్పుడు కవిత్వం పేరుతో బోలెడంత అకవిత్వం కూడా వస్తుంది. ఇది ఉద్యమాలలో తప్పనిసరి. నిజానికి "నీ దాష్‌లో తంతాను" అన్న వాక్యంలో కవిత్వమేమీ లేదు. కేవలం ఆగ్రహ ప్రకటన తప్పిస్తే...! ఉద్యమంలో ఆగ్రహం ప్రకటించడం కూడా కవిత్వమే! కానీ ఉద్యమ ఉధృతి తగ్గిన తరువాత అది కవిత్వం కాదు. కేవలం ఆగ్రహం మాత్రమే అని తెలుస్తుంది. మంచి కవిత్వ వాక్యం, గుర్తుండిపోయే కవిత్వ వాక్యం యిచ్చిన అనుభూతి, ఆగ్రహ ప్రకటనలాంటి కవిత్వేతర వాక్యాలు యివ్వవు.

ఇలా మాట్లాడుతున్నాను అంటే, నేను శుద్ధ కవిత్వం గురించి కలవరిస్తున్నానని ఏమీ కాదు. సైన్సు గురించి, సెక్స్ గురించి, అర్థశాస్త్రం, ఫిలాసఫీ, రాజకీయాలు - వేటి గురించి కవిత్వం రాసినా అందులో కవిత్వం ఖచ్చితంగా వుండాలన్నదే నా అభిప్రాయం. బహుశా...! ఇదే అభిప్రాయం యాకూబ్‌కి కూడా వున్నదేమో. ఈ మూడు దశాబ్దాలలోనూ కవిత్వంకాని వాక్యం ఒక్కటి కూడా యాకూబ్ రాయలేదు.

యాకూబ్ ఉద్యమాలని ముందుండి నడిపించలేదు కానీ... ప్రతి ఉద్యమానికి తనదైన రీతిలో స్పందించాడు. ఈ స్పందన ఉద్యమాల అవసరాల కోసం కాక, వాటి తాత్త్విక మూలాలని బలోపేతం చెయ్యడానికి మాత్రమే!

యాకూబ్‌తోపాటు కవిత్వం రాయడం మొదలుపెట్టిన చాలా మంది కవులు తర్వాత తర్వాత రూపం పట్ల పెద్ద పట్టింపును పట్టించుకోనప్పుడు యాకూబ్ రూపం పట్ల శ్రద్ధను మరింత పెంచుకున్నాడు. దాంతో ఎలాంటి వస్తువునయినా కవిత్వీకరించే శక్తి ఇతడికి అలవోకగా అబ్బింది.

'పూల చెట్టు'ని, 'ఎం.ఎఫ్.హుస్సేన్'ని, 'యాభై నాలుగు మరణ సందర్భాలని' ఒకే రకమయిన సాంద్రతతో కవిత్వీకరించ గలడు అందుకనే...!

యాకూబ్‌కి కవిత్వమూ జీవితమూ వేరువేరు కాదు. ఒక దానిని మరొకటి పూరించే పరస్పరాశ్రయాలు. పరస్పర పూరకాలు. యాకూబ్ జీవితాన్ని వెలిగించిన అత్యంత సున్నిత మయిన అంశమేదో... అదే యాకూబ్ కవిత్వాన్ని కూడా వెలిగిం చింది. ఒకరకంగా ఈ అంశమే యాకూబ్ కవిత్వ తాత్వికత భూమిక. అది ప్రేమ.

ఈ ప్రపంచం ఇలా ఎందుకు వుందో యాకూబ్‌కి తెలుసు. మతం పేరున జరుగుతున్న విధ్వంసాలకీ, నాగరికతల సంఘర్షణల పేరిట జరుగుతున్న మారణహోమాలు, విలువల పతనం, స్త్రీ, పురుష సంబంధాలలో లుప్తమవుతున్న ప్రజాస్వామిక దృక్పథం వీటన్నింటికీ అతి ముఖ్యమయిన కారణం... ప్రేమ లేకపోవడం.

***"ఈ లోకానికి***<br>
***ప్రేమ కావలసిన వనరు అని చాటేందుకు***<br>
***మసీదు, మందిరంలా కాక***<br>
***మనుషుల్లా ప్రయత్నిస్తూనే వుందాం"***

అంటాడు మందిరం... మసీదు కవితలో. మతం మత్తుమందు అవునో కాదో యితడికి తెలుసో తెలియదో తెలియదు కానీ మతానికి ఆలంబన కావలసింది మనుషులే అని యాకూబ్‌కి మాత్రం బాగా తెలుసు.

ఇద్దరు మనుషులనే కాదు, రెండు దేశాలను, రెండు మతాలను, రెండు దేహాలను కలిపే ఏకైక వనరు ఏదయినా వుందా... అంటే అది ప్రేమ మాత్రమే...! నిజానికి ఈ ప్రేమ ఇరు శరీరాలని ఆకర్షించి, వికర్షించే ప్రేమ కాదు. మరి ఆ ప్రేమ ఎలాంటిది...?

***'నాదొక మాట***<br>
***జీవన ప్రయాణంలో ప్రేమ ఒకటే దరిచేర్చే సాధనం***<br>
***ప్రేమపథంలో ప్రేయసి నాకు తోడు***<br>
***ప్రేయసి కళ్లలోకి తొంగిచూస్తే జీవితమంతటి భరోసా***<br>
***ఏడుపులు, కన్నీళ్లు అతలాకుతలం చేస్తున్నా...***<br>
***ఆమెలోంచి నేను ఒంపుకునే ఆత్మ విశ్వాసం***<br>
***ఎప్పుడూ ఓడిపోనీకుండా చేస్తుంది.***<br>
***ప్రేయసిని గుండెల నిండుగా ప్రేమించడం***<br>
***ఆమె అంతరంగాన్ని దర్శించడం కోసం తపస్సు చేస్తుండటం***<br>
***ఇవన్నీ...***<br>
***నేను తోటి మనిషిని ప్రేమించడం కోసం చేస్తున్న పరిశ్రమ.***<br>
***ఆ పరిశ్రమ లోనే***<br>
***నా లోపలి స్వరం నాతో మాట్లాడుతుంది.***<br>
***మనిషి నిజం, మనిషి మాత్రమే నిజం, మనిషిని***<br>
***ప్రేమించడం వినా***<br>
***అంతా అబద్ధం' అని.***

'ఎడతెగని ప్రయాణం' శీర్షికతో యాకూబ్ రాసిన కవితలో ఈ ప్రేమ ప్రతిపాదన వున్నది. మనిషిని ప్రేమించడం వినా అంతా అబద్ధం అని ఈ కవి ప్రకటిస్తున్నాడు అంటేనే... సమాజాన్ని పట్టి పీడిస్తున్న అనేకానేక రుగ్మతలకి ఇతడి ప్రిస్క్రిప్షన్ ఏమిటో మనకు అవగతమవుతుంది.

## III

మొత్తం మీద యాకూబ్ కవిత్వాన్ని వెలిగిస్తున్న అంశాలు ఏమిటి?

1. వస్తు రూపాల మధ్య సమన్వయం.
2. రూపం పట్ల మరింత శ్రద్ధ.
3. అంతర్లీనంగా కన్పించే జీవన కాంక్ష.
4. జీవన కాంక్షకి ఆలంబన అయిన ప్రేమ.
5. ప్రేమను వ్యక్తం చేసే సౌకుమార్యమయిన అభివ్యక్తి.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=503**